## క్లుప్తంగా

### 24న స్పాట్ అడ్మిషన్లు

**తుంగతుర్తి :** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్లకు ఈ నెల 24న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వైబి శ్యామలత మంగళవారం తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీ విభాగంలో-02, హెచ్ఈసీలో-05, ఒకేషనల్ ప్రీస్కూల్ టీచర్ ట్రైనింగ్‌లో-06 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థినులు ఈ నెల 24న సాయంత్రం 5గంటల వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరుకావాలని సూచించారు.

### కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ టికెట్‌కు దరఖాస్తులు


దరఖాస్తు అందజేస్తున్న వద్దేపల్లి రవి

**తిరుమలగిరి :** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థులుగా బరిలో ఉండటానికి ఆ పార్టీ నాయకులు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం దరఖాస్తు పత్రాలను అందజేశారు. ఇప్పటివరకు దరఖాస్తులు అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిపాటి నర్సయ్య, ప్రముఖ కంటి వైద్య నిపుణుడు వద్దేపల్లి రవి, అడ్వకేట్ పత్రెపాటి యుగేందర్, సూరారపు కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

### రోడ్డు పనులకు సర్వే


సర్వే చేస్తున్న అధికారులు

**తుంగతుర్తి :** తుంగతుర్తి నియోజకవర్గంలోని సంగెం నుంచి తిమ్మాపురం, నూతనకల్ వరకు రూ.32కోట్లతో బీటీ డబుల్ రోడ్ పనులు చేపట్టేందుకు మంగళవారం అధికారులు సర్వే చేపట్టారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ అధికారులు ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, లావణ్య, సర్పంచ్ ఏశమల్ల సుశీలసామెల్, బీఆర్ఎస్ నాయకులు మల్యాల రాములు, ఏశమల్ల సృజన్, జటంగి రవి తదితరులు పాల్గొన్నారు.

### పురోహితుడిగా సోమయ్య శాస్త్రి సేవలు మరువలేనివి

**అర్వపల్లి :** పురోహితుడిగా సోమయ్యశాస్త్రి చేసిన సేవలు మరువలేనివని వైదిక బ్రాహ్మణ సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు మంత్రమూర్తి శంకరమూర్తి అన్నారు. జాజిరెడ్డిగూడేనికి చెందిన ప్రముఖ పురోహితుడు మోత్కూరి సోమయ్యశాస్త్రి సంతాపసభను మంగళవారం గ్రామంలో నిర్వహించారు. సోమయ్యశాస్త్రి పేదలకు ఉచితంగా పురోహితం చేయడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రెండు వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవాసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రాంబాబుఅయ్యంగార్, ఆంధ్రసాంస్కృతిక పరిషత్ ఓరియంటల్ కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ నరహరి, మోత్కూరి శంకరశాస్త్రి, రాజుశర్మ, ప్రవీణ్, పవన్, హరిబాబు, వెంకటేశ్వర్లు, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సీపీ గేట్ ఫలితాల్లో స్టేట్ ర్యాంక్

**సూర్యాపేటటౌన్ :** సీపీగేట్ 2023(ఫిజిక్స్) ఫలితాల్లో కన్యమ్మ ఫౌండేషన్ ఆర్థిక సహాయం పొందిన పీవీజీఆర్ ఫిజిక్స్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఫౌండేషన్ సభ్యుడు, అకాడమీ డైరెక్టర్ డాక్టర్ పవన్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణ పొందిన విద్యార్థుల్లో నవ్య ఐదో ర్యాంకు, సాయిఖ ఏడు, సిరిజ రెడ్డి ఎనిమిది, శివకుమార్ 13, సంధ్యారాణి 17, అఖిల 20, సౌమ్య 23, రోజ 25, శృతి 26, శివసాయి 28, లెనిన్ 30, ఉమ 32, రమ్య 34వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

### అల్పాహారం పంపిణీ


అల్పాహారం పంపిణీ చేస్తున్న నాయకులు

**సూర్యాపేట :** బీఆర్ఎస్ నాయకుడు, వాసవీ క్లబ్ రీజనల్ చైర్మన్, లయన్స్ క్లబ్ రీజనల్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా సూర్యాపేట కొత్త బస్టాండు ఫ్లై ఓవర్ వద్ద పేదలకు, బాటసారులకు మంగళవారం అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గండూరి ప్రకాష్, గండూరి కృపాకర్, మారిపెద్ది శ్రీనివాస్, చల్లా లక్ష్మీకాంత్, భావ్ సింగ్, కలకోట లక్ష్మయ్య, తెరటపల్లి సతీష్, పసుపర్తి కృష్ణమూర్తి, బెజగం ఫణి, వెంపటి శభరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### పశువులకు టీకాలు

**అర్వపల్లి :** ముందస్తు జాగ్రత్తగా పశువులకు ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. మండలంలోని సీతారాంపురంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌ఓ కేఎస్ఎస్ పద్మ, అటెండర్ యాదగిరి, యాకస్వామి, రైతులు, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా దరఖాస్తుల పరిశీలన

- గృహలక్ష్మి దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్న అధికారులు
- అర్హులకు పథకం అందేలా సర్వే


అనంతారంలో సర్వే చేస్తున్న అధికారులు


జాజిరెడ్డిగూడెంలో..

**పెన్‌పహాడ్ :** సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం కోసం ఎదురుచూసే పేదల కోసం రూ. 3లక్షలు అందించేందుక రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చింది. దీనిలో భాగంగా ఇటీవల ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రస్తుతం దరఖాస్తుల ప్రక్రియ పూర్తయి నిజమైన లబ్ధిదారుల గుర్తింపునకు సర్వే జరుగుతోంది. లబ్ధిదారుల నుంచి భారీగా దరఖాస్తులు రావడంతో అర్హుల ఎంపిక కఠినంగా మారింది. దీని కోసం అధికారులు పకడ్బందీగా సర్వే చేపడుతున్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో దరఖాస్తుదారుల ఇంటింటికీ వెళ్లి ఫార్మాట్ ప్రకారం వివరాలు సేకరిస్తున్నారు.

**నిబంధనల ప్రకారం...**

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేకంగా ఓ నమూనాను తయారు చేశారు. ఈ ఫారం మొదటి వరుసలో 13 అంశాలతో కూడిన వివరాలు.. పేరు, కుటుంబం, కులం, తదితర వాటిని పరిశీలకులు స్వయంగా పొందుపరుస్తారు. రెండవ కాలంలో తొమ్మిది అంశాలు అనగా దరఖాస్తుదారుడి చిరునామాకు సంబంధించిన వివరాలు నమోదు చేస్తారు. మూడో కాలంలో దరఖాస్తుదారుని ఇంటి స్థలం వివరాలను చేరుస్తారు. ఫార్మాట్ ప్రకారం 24అంశాలు పరిశీలించి అర్హుడా? అనర్హుడా అనే విషయాన్ని తెలుస్తారు. అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు, పైరవీలకు ఆస్కారం లేకుండా నిబంధనల ప్రకారం అర్హులైన వారిని ఎంపిక చేయడం కోసం సర్వే నిర్వహిస్తున్నారు.

**మూడు దశల్లో నిధులు..**

అర్హులైన లబ్ధిదారులకు మూడు దశల్లో నిధులు అందజేస్తారు. బేస్‌మెంట్, రెంటల్, స్లాబ్ ఇలా మూడు దశల్లో బిల్లులు చెల్లించనున్నారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 2,786మంది దరఖాస్తులు చేసుకున్నారు. అర్హుల ఎంపిక పక్కాగా చేపట్టేందుకు ప్రణాళిక ప్రకారం పంచాయతీ కార్యదర్శులతో సర్వే చేయిస్తున్నారు.

**1,313 గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన**

**అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం మండలంలో గృహలక్ష్మి పథకానికి ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికీ తిరిగి పరిశీలిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఈ పథకానికి 1,740 దరఖాస్తులు రాగా మంగళవారం వరకు కార్యదర్శులు సుమారు 1,313 దరఖాస్తులను దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి పరిశీలించారు. దరఖాస్తుదారులు ఈ పథకానికి అర్హులా, కాదా అనే విషయమై నమోదు చేసుకుంటున్నారు. వివరాలను పైఅధికారులకు పంపించనున్నట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్‌కుమార్, నాయబ్ తహసీల్దార్ కంట్లమయ్య, సీనియర్ అసిస్టెంట్ జలెందర్‌రావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం


కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

**చివ్వెంల :** నిజ శ్రావణ మాస స్వాతీ నక్షత్రం సందర్భంగా మండల పరిధిలోని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీమాన్ కార్తీకచార్యులు, శ్రీమాన్ క్రిష్ణమాచార్యులు మంత్రోచ్ఛరణతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చకిలం క్రిష్ణకుమార్, మురళి క్రిష్ణ, క్రిష్ణమోహన్, మధుసూదన్‌రావు, శ్రీనివాస్, వాసా క్రిష్ణ, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్, సమాచార కేంద్రాలు ప్రారంభం


అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త, విద్యార్థులు

**పెన్‌పహాడ్ :** మండల పరిధిలోని దూపహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో డైట్, కుటుంబ కౌన్సిలింగ్, సమాచార కేంద్రాలను కేవీకే హోమ్ సైంటిస్ట్ ఎన్. సుగంధి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త, సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినులు మాట్లాడారు. మంచి ఆరోగ్యం కోసం పోషకాహారం ఎంతో ముఖ్యమని, పోషకాహార ప్రాముఖ్యతను గ్రామస్తులకు తెలిపారు. గర్భిణులు, పిల్లల తల్లులు, కిశోర బాలికలు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. వివిధ రకాల కేంద్ర, రాష్ట్ర పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్తి శ్రీనివాస్, రాజు, మట్టయ్య, వెంకన్న, భిక్షం, గోపగాని సైదయ్య, నిమ్మల నర్సమ్మ, ఎరుకుల సుజాత, విద్యార్థినులు దివ్య, వైష్ణవి, భాగ్యశ్రీ, శ్రీశార్వాణి, దీపికరెడ్డి, శివాని, మనోగ్నా, పుష్ప, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్రాల్లో బీజేపీదే అధికారం


మాట్లాడుతున్న బీజేపీ సూర్యాపేట నియోజకవర్గ సెంట్రల్ ఇన్‌చార్జ్ ఆర్‌బీ అశోక్‌బాబు

**చివ్వెంల :** కేంద్రం, రాష్ట్రాల్లో వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారమని ఆ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ సెంట్రల్ ఇన్‌చార్జ్, పాండిచ్చేరి ఎమ్మెల్యే ఆర్‌బీ అశోక్‌బాబు అన్నారు. మంగళవారం బి.చందుపట్ల గ్రామ శివారులోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందన్నారు. చేసిన పాపాలు పండి బీఆర్ఎస్ కనుమరుగు అవుతుందన్నారు. ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని తెలిపారు. తెలంగాణలో పేదవారి సొంతింటి కల నెరవేరాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపైం రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్‌రావు, మండల అధ్యక్షుడు పేరాల లక్ష్మణ్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, ధరావతు శ్రీనివాస్ నాయక్, జంపాల వెంకటేశ్వర్లు, బిట్టు నాగరాజు, రాచకొండ రామకృష్ణ, కొణతం అప్పిరెడ్డి, పఠాన్ పాష, అనిల్‌రావు, చిట్టిబాబు, అంజయ్య, వెంకన్న, తండు సైదులు, తండు మల్లయ్య, కాసుల వీరస్వామి, మల్లేష్, సతీష్ పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టీయూ మహాధర్నా పోస్టర్ల ఆవిష్కరణ


ఆత్మకూరు (ఎస్) : కరపత్రం ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

**ఆత్మకూరు (ఎస్) :** హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కమిటీ సభ్యుడు సామ నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాత సూర్యాపేటలో సంఘం నాయకులతో కలిసి మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలీ, ఆటో, మోటార్ రంగ కార్మికులకు చట్టబద్ధ హక్కులు కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తోందన్నారు. వీరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాద బీమా రూ.10 లక్షల వరకు పెంచాలన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ప్రస్తుతం ఈ విధానంలో పని చేస్తున్న ప్రతి ఒక్కరిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకుడు సూరారపు వెంకన్న, హమాలీ ఫెడరేషన్ నాయకులు లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, దొడ్డ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

**మద్దిరాల :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 29న హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్షుడు మదాసు యాదగిరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ మండల కార్యదర్శి నాగెల్లి రామనర్సయ్య, గాడ్డుల కళింగం, మరికంటి ఉపేందర్, ఐలయ్య, ఉప్పలయ్య, మాతంగి ఉప్పలయ్య, నాగలింగం, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి**

**నూతనకల్ :** హమాలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పచ్చిపాల లింగయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు సైదులు, వెంకటేష్, సత్తయ్య, వెంకన్న, సంపత్, దాస్ పాల్గొన్నారు.


మద్దిరాలలో..


నూతనకల్‌లో..

## మంత్రి, ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు


తిరుమలగిరి : మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు


అర్వపల్లి : హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కిశోర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

**తిరుమలగిరి :** బీఆర్ఎస్ తరఫున మూడవసారి ఎమ్మెల్యే టికెట్ ప్రకటించడంతో ఆ పార్టీ నాయకులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్‌లను మంగళవారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు తిరుమని యాదగిరి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, దూపటి రవీందర్, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, గిలకత్తుల ప్రియలతారాము గౌడ్, కందుకూరి లక్ష్మయ్య, బర్ల వెంకన్న, భాస్కర్, యాకూబ్‌నాయక్, సురేష్, బాబు, వేణుగోపాల్‌రెడ్డి, నాని, శ్రీనివాస్, సందీప్ నేత, సోంమల్లు, పాషా, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు**

**అర్వపల్లి :** తుంగతుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్‌ను కిషోర్‌కు మూడోసారి కేటాయించడాన్ని హర్షిస్తూ మంగళవారం జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ హైదరాబాద్‌కు వెళ్లి ఎమ్మెల్యే కిషోర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీను, కాపా వెంకటేశ్వరరావు, పులిచెర్ల ప్రభాకర్, కడారి నరేష్, జీడి ఉపేందర్, సోనబోయిన వెంకన్న ఉన్నారు.

**3వసారి టికెట్ కేటాయించడం హర్షణీయం**

**మద్దిరాల :** సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ అభ్యర్థిగా విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి అభ్యర్థిగా గాదరి కిశోర్‌కుమార్‌లకు సీఎం కేసీఆర్ 3వసారి టికెట్ కేటాయించడం హర్షణీయమని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి, ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్డాణం మధుసూదన్, పాలబిందెల శ్రీనివాస్, గోల్కొండ మల్లేష్, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు**

**తుంగతుర్తి :** నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా మూడవసారి గాదరి కిశోర్‌కుమార్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించడంతో మంగళవారం మండల పరిధిలోని బండరామారం, దేవునిగుట్టతండా, వెంపటి, సంగెం, గొట్టిపర్తి, కొత్తగూడెం, అన్నారం గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీలు నిర్వహించి, బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సర్పంచ్‌లు గుగులోతు ఈరోజీ, అబ్బగాని పద్మసత్యనారాయణగౌడ్, ఏశమల్ల సుశీల, చంద వెంకన్న, విజయ్, నాయకులు పాల్గొన్నారు.

## యూత్ విభాగం నూతన కమిటీల ఎన్నిక


యూత్ విభాగం మండల కమిటీతో ప్రమాణం చేయిస్తున్న శ్రీకాంత్‌రాజ్


మద్దిరాల : నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

**అర్వపల్లి :** ఆరాధ్య ఫౌండేషన్ యువజన విభాగం మండల కమిటీని మంగళవారం అర్వపల్లిలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొమ్ము విజయ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడిగా తిరుమలేష్, ఉపాధ్యక్షులుగా జి.తిరుమలేష్, బొల్లం లింగస్వామి, ప్రధానకార్యదర్శిగా తాటిపాముల జలేందర్, కోశాధికారిగా చిప్పలపల్లి శ్రీను, సహాయ కార్యదర్శులుగా ఖమ్మంపాటి నిశాంత్, గంట శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీచే ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షుడు బైరబోయిన సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**యువచైతన్య యూత్ కమిటీ ఎన్నిక**

**మద్దిరాల :** మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో యువచైతన్య యూత్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంపటి దిలీప్ కుమార్, ఉపాధ్యక్షుడిగా గడ్డం సతీష్, ప్రధాన కార్యదర్శిగా కొండగడుపుల రాజు, కోశాధికారిగా గడ్డం జగదీష్, కార్యదర్శిగా వెంపటి రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తడకమళ్ల శశికాంత్, సలహాదారుడిగా ఎడెల్లి మురళి, జనరల్ కార్యదర్శిగా నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నవీన్, శశికాంత్, ఉపేందర్, యాకయ్య, మురళి పాల్గొన్నారు.

### బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి

**అర్వపల్లి/నాగారం :** తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా మూడవసారి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు సీఎం కేసీఆర్ టికెట్ ప్రకటించిన నేపథ్యంలో అర్వపల్లి నుంచి తిరుమలగిరి వరకు చేపట్టే భారీ బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ నాగారం మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. మంగళవారం ఆయా మండల కేంద్రాల్లో వారు విలేకరులతో మాట్లాడారు. మూడవసారి ఎమ్మెల్యే టికెట్ వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నేడు అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అర్వపల్లి నుంచి తిరుమలగిరి వరకు నిర్వహించే భారీ బైక్ ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ


ఆత్మకూరులో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

**ఆత్మకూరు (ఎస్) :** ప్రజాయుద్ధ నౌక గద్దర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రజానాట్య మండలి జిల్లా సహాయ కార్యదర్శి యాతాకుల ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన గద్దర్ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ప్రజల హృదయాల్లో గద్దర్ చిరస్థాయిగా నిలిచి ఉంటారని తెలిపారు. తన ఆటపాట ద్వారా ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలవైపు నడిపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి శ్రీను, నారీ రాములు, ములకలపల్లి నాగయ్య, ఎల్లయ్య, బొడ్డు వెంకన్న, యాతాకుల పరమేష్, రాములు, ఓంకార్, జయమ్మ, మహేశ్వరి, ముత్యాలు, రాజమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.

### కొంగలి భిక్షంకు నివాళి

**ఆత్మకూర్ (ఎస్) :** మండల పరిధిలోని ఇస్తాళపురం గ్రామానికి చెందిన సీపీఐ ఎంఎల్ జనశక్తి సీనియర్ నాయకుడు కొంగలి భిక్షం మృతిచెందారు. దీంతో అతడి మృతదేహానికి పలువురు నాయకులు మంగళవారం నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జనశక్తి రాష్ట్ర కమిటీ సభ్యుడు అమర్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్, టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ ఉన్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పల్స యాదగిరి, కొమరయ్య, బెల్లి నాగరాజు, మల్సూర్, ప్రభాకర్, బుద్దా సత్యనారాయణ, చామకూరి నర్సయ్య, గుర్వయ్య పాల్గొన్నారు.

### రికార్డుల పరిశీలన

**నాగారం :** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్‌లో భాగంగా నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి, శాంతినగర్, నాగారంబంగ్లా, నర్సింహులగూడెం, మచిరెడ్డిపల్లి, ఈటూరు గ్రామాల్లోని గ్రామ పంచాయతీలను మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్‌లో ప్రక్రియలో భాగంగా నాలుగేళ్ల ప్రొబేషనరీ కాలం పూర్తయిన కార్యదర్శుల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో చేపట్టిన పనుల ఆధారంగా మార్కులు కేటాయించి నివేదికను సిద్ధం చేస్తామన్నారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో రికార్డులను తనిఖీ చేసి, గ్రామాల్లోని రోడ్లు, కాలువలు, నర్సరీలు, తడి, పొడి చెత్త సేకరణ, కంపోస్టుషెడ్, డంపింగ్‌యార్డులు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతివనం, పల్లెప్రగతి పనులు, గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్‌లు యారాల నర్సింహారెడ్డి, షేక్.నాగుల్‌మీరా, కుంభం కర్ణాకర్, ధారవత్ గణేష్, పుసుపులేటి ప్రేమలతవెంకట్‌రెడ్డి, పేరాల సరితయాదగిరి, కార్యదర్శులు కొమ్ము అరుణ్, వీరేందర్, శోభన్ బాబు, దావుల సతీష్, జంపాల శ్రీనివాస్, భవాని తదితరులు ఉన్నారు.


శాంతినగర్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య

## ప్రజలకు అందుబాటులో ఉండాలి


మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి

**సూర్యాపేట రూరల్ :** హెల్త్ సబ్ సెంటర్‌కు వచ్చే ప్రజలకు వైద్యాధికారులు అందుబాటులో ఉండి మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని మండల ప్రత్యేక అధికారి శిరీష అన్నారు. మంగళవారం కాసరబాద గ్రామంలోని హెల్త్ సబ్‌సెంటర్, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు వైద్యసిబ్బంది మెరుగైన సేవలందించాలని సూచించారు. హెల్త్ సబ్‌సెంటర్‌లో రికార్డులను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మంచి రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారులకు రెండో ఏఎన్ఎంల వినతి


తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వినతిపత్రం అందజేస్తున్న వైద్యసిబ్బంది


ఆత్మకూరులో..

**తిరుమలగిరి :** సెకండ్ ఏఎన్ఎంలు చేస్తున్న ధర్నాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న సూపర్‌వైజర్ కేడర్ మద్దతు తెలపాలని సెకండ్ ఏఎన్ఎంలు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, మాధవి, వెంకటమ్మ, యశోద, రజిత, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ (ఎస్) :** తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఏడు రోజులుగా ఆందోళనలు చేపడుతున్నామని, తమ లాగిన్ నుంచి ఆన్‌లైన్ చేయవద్దని కోరుతూ మండల పరిధిలోని రెండో ఏఎన్ఎంలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారికి మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 16 ఏళ్లుగా ఔట్‌సోర్సింగ్ విధానంలో రెండో ఏఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న తమను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెండో ఏఎన్ఎంలు సల్వాది నిర్మల, డి.వెంకటరమణ, జె.అన్నపూర్ణ, డి.ధనమ్మ, జి.భవాని, జి.అరుణ, వి.రాములమ్మ, సంధ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్‌కు వీవీ ప్యాట్‌పై అవగాహన


ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు వీవీ ప్యాట్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**సూర్యాపేట రూరల్ :** 80 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్స్ తమ ఇంటి వద్ద ఉండే ఓటు వేసే విధంగా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, సీనియర్ సిటిజన్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ వీరబ్రహ్మచారి అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్‌కు ఓటరు వీవీ ప్యాట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శిరీష, తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎన్నికల డీటీ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం


ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఆర్ఎం శ్రీదేవి

**తిరుమలగిరి :** అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు వెళ్లేలా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి ప్రయత్నిస్తామని నల్లగొండ జిల్లా ఆర్ఎం శ్రీదేవి తెలిపారు. మంగళవారం తిరుమలగిరిలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆమె పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ బిల్డింగ్ నిర్మాణం పనులను పరిశీలించి మాట్లాడారు. ఆమె వెంట డిప్యూటీ రీజనల్ మేనేజర్ మాధవి, యాదగిరిగుట్ట, సూర్యాపేట డిపో మేనేజర్లు ఎ.శ్రీనివాస్, సురేందర్, మేనేజర్లు నాగశ్రీ, హుస్సేన్ తదితరులు ఉన్నారు.